జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 17 జూన్ 2025
పేజీలు : 10



## బ్యాంకు ఉద్యోగి... మా భూమిని కబ్జా చేస్తున్నాడు

ఆయనో బ్యాంకు ఉద్యోగి... ఓ భూమిని కొనుగోలు చేశాడు... రాత్రికి రాత్రి పక్క భూమిని కూడా కబ్జా చేసేందుకు యంత్రాలతో దున్నేస్తున్నాడు... ఇదేమని అడిగితే దుర్జనానికి పాల్పడుతున్నాడు...

7







# వ్యవసాయాన్ని పండగ చేస్తాం

### 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేశాం

### తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల

### “రైతు నేస్తం” కార్యక్రమంలో సీఎం రేవంత్ రైతులతో ముఖాముఖి

నల్లగొండ జూన్ 16, (ప్రజాజ్యోతి ప్రతినిధి)

వ్యవసాయాన్ని రైతులకు పండగ చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు అధికారుల తో కలిసి రాష్ట్రంలోని 1600 రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని రైతులకు ఈ రోజు నుంచి తొమ్మిది రోజుల వరకు 9,000 కోట్ల రూపాయలను

- మిగతా9లో



## ప్రభుత్వ ప్రాధామ్యాపథకాల అమలులో జాప్యం వద్దు




ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాత్రమే కాకుండా, గ్రామాలలో అంగన్వాడి, ఆయా, ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలకు నిరంతర పరీక్షలు, చికిత్స, తదితర అంశాలను చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

2


## పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు

### కె. భవ్య, జూనియర్ సివిల్ జడ్జి



బడి ఈడూ పిల్లలు పనిలో ఉండకూడదని బడిలో ఉండాలనిలి జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. సోమవారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలకార్మిక నిర్మూలనఅనే అంశంపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాతూ...

# ప్రభుత్వ ప్రాధామ్యా పథకాల అమలులో జాప్యం వద్దు





ప్రజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జూన్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాత్రమే కాకుండా, గ్రామాలలో అంగన్వాడి, ఆయా, ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలకు నిరంతర పరీక్షలు, చికిత్స, తదితర అంశాలను చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనారోగ్యంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కి వచ్చేవారు అనారోగ్యం ముదిరి చివరి నిమిషంలో రాకుండా ముందే వచ్చే విధంగా అవగాహన కల్పించాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాత్య, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్ లకు సూచించారు. త్వరలోనే రాష్ట్ర రవాణా, బి సి శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష నిర్వహించనున్నందున సంబంధిత అధికారులు సమాచారంతో సమీక్షకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అంతకుముందు ఉదయం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాల పనులపై సమీక్షించారు. భవిత కేంద్రాల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన మరమ్మతు పనులు, రైలింగ్ ,ర్యాంపు , ఆక్టివిటీ రూమ్ ఇతర సివిల్ పనులనుదవెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రాలకు సరఫరా చేసిన మెటీరియల్ ను భవిత కేంద్రాల ఇన్చార్జి అధికారులు జాగ్రత్తగా అన్ని ఉన్నాయో లేదో తనిఖీ చేసుకొని తీసుకోవాలని, అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతకం చేయాలని చెప్పారు. భవిత కేంద్రం సామాగ్రిని ఎట్టి పరిస్థితులలో కేంద్రం బయట ఉంచకూడదని, భవిత కేంద్రంలోనే ఉంచాలని, మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇదివరకే జారి చేసిన ఆదేశాల ప్రకారం అన్ని కేంద్రాలు సవ్యంగా నడిచేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ పిడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.


# పిల్లల విద్యకు మొదటి అడుగు అంగన్వాడి

అన్నారం లో అక్షరాభ్యాసం చేపిస్తున్న సిడిపిఓ శ్రీజ



**తుంగతుర్తి, జూన్ 16,(ప్రజా జ్యోతి):** పిల్లల విద్యకు మొదటి మెట్టు అంగన్వాడి అని సిడిపిఓ శ్రీజ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ ఒడి అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ...మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ప్రతి ఒక్కరిని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకుంటారని, ప్రతి తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన తమ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఖైరున్నిషా ,అనురాధ ,పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, అంగన్వాడి టీచర్లు కలమ్మ, మంగమ్మ ,మాధవి ,ఉమా ,భాగ్యలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**నాంపల్లి, జూన్,16(ప్రజా జ్యోతి):** మండల వ్యాప్తంగా 19మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.6,63,000 చెక్కులను జిల్లా, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, మాజీ సర్పంచులు కొండేటి రాములు,కలకండ దుర్గయ్య, మల్గిరెడ్డి చంద్రారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు కొండల యాదవ్, వీరమల్ల సందీపు,తాజా మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, కాటం శీను, ఈదయ్య, యువ నాయకులు గాదెపాక రాజు,మహిళా నాయకురాలు సబ్బి అరుణ, బిరుదోజు యాదమ్మ,కోటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితురాలు కుటుంబాన్ని ఆపదలో ఆదుకున్న 2009

10 పదవ తరగతి మిత్రులు



**ఆత్మకూరు ఎం జూన్ 16 (ప్రజా జ్యోతి)** ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 పదో సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి స్నేహితురాలు బట్టు గంగమ్మ వారి భర్త భరత్ గత నాలుగు సంవత్సరాల క్రితం తల వెనుక భాగంలో రక్తం గడ్డకట్టి దాంట్లోనే పక్షవాతం రావడంతో కుడి వైపు కాలు చెయ్యి రెండు పడిపోయి నాలుగు సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతూ సంసారం జీవితాన్ని కొనసాగిస్తుంది. విషయం తెలుసుకున్న (2009–2010 ) పదవ తరగతి మిత్రులందరి సహాయం మేరకు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి 20,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మల్లం నవీన్ తవిటి రాజు వెంకటేష్ రాజు ప్రభాకర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి



**మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణం లోని ఉమ్మడి బాపూజీ నగర్ గవర్నమెంట్ స్కూల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మాజీ తాజా కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి( సీతక్క ) ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 21వ,వార్డు మాజీ కౌన్సిలర్ పాతూరి మీడియా కన్వీనర్ పాతూరి శరత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో అమ్మ మాట

– అంగన్వాడి బాట కార్యక్రమం



**నాంపల్లి, జూన్, 16 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో నాంపల్లి రెండవ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట– అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ సక్కుబాయి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఫ్రీ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎల్కేజీ ,యూకేజీ పిల్లలకు ఆట వస్తులు కలవు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలి

**-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**

**-17న జరుగు మహా ధర్నాను విజయవంతం చేయాలి**

**హుజూర్ నగర్, జూన్ 16 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ క గార్ ను నిలిపివేయాలని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈనెల 17వ తేదీ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని, గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కగార్ నిర్వహించే కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని బెజవాడ వెంకటేశ్వర్లు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. అనేక కార్మిక చట్టాలను రద్దు




చేసిందని ఆయన ఆరోపించారు. దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన కోరారు. మహా ధర్నాలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఎల్లావుల రాములు, పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణ, మామిడి వెంకయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నెమ్మది వెంకటేశ్వర్లు.... సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు

**తుంగతుర్తి, జూన్ 16, (ప్రజా జ్యోతి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మది వెంకటేశ్వర్లు కోరారు. ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు కందాల శంకర్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 11 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అనేకసార్లు నిత్యవసర వస్తుందరాలను విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి కుటుంబాల కోసం కాకుండా బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దేశంలో రోజురోజుకు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసుకుంటూ నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందని అన్నారు. బడా కార్పొరేట్ శక్తులు ఈ కాలంలో ఆస్తులను వేల కోట్లకు పెంచుకున్నారని అదే కార్మికులు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కార్మికులు ఎన్నో సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న చట్టాలను తొలగించి వాటి



స్థానంలో కోడులను పెట్టడం వల్ల కార్మికుల యొక్క జీవితాలు బజారున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యతిరేక చట్టాలను చేసి విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచిందని అన్నారు. కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు ఈ దేశ సంపదను అందిస్తూ ఎక్కువ శాతం ఉన్న పేద మధ్యతరగతి వర్గాల ప్రజల శ్రేయస్సును పక్కన పెడుతుందని విమర్శించారు. ఈరోజు మతాలు కులాల పేరుతోటి హిందూ ముస్లిం వర్గాల మధ్య తగాదాలు పెట్టిస్తూ ఓట్ల కోసం నాన్న తండాలు పడుతుందని అన్నారు.

## పదేళ్లు ఆగం చేసి, ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

**తుర్కపల్లి మండలం, జూన్ 16(ప్రజా జ్యోతి)** పదేండ్లు ఆలేరు ను ఆగం చేసి, ఇప్పుడు మళ్ళీ అభివృద్ధిని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి లు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లు పాలించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి దంపతులు పూర్తిగా ఆలేరు నియోజకవర్గ సంక్షేమ అభివృద్ధిని విస్మరించారని ,అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు వారిని తిరస్కరించాలని అన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలోనే వివిధ అభివృద్ధి పనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వము నుండి 1500 కోట్ల నిధులు మంజూరు చేయించడం, ఇటీవల తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడం విప్ బీర్ల ఐలయ్యకు మరింత ఆదరణ పెరగడంతో గొంగిడి దంపతులకు నిద్ర పట్టడం లేదని అన్నారు. అందుకే ఉద్దేశపూర్వకంగా ఆలేరు సమగ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే కొత్త నాటకాలను తీశారని, ప్రభుత్వ విప్ ఐలయ్య కృషితోనే మెడికల్



కాలేజ్ మంజూరు అయిందని, ఆ భవన నిర్మాణానికి సంబంధించి యాదగిరిగుట్ట పట్టణానికి సమీపంలోనే భూమి కేటాయింపులు జరిగాయని, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల స్టంట్ లో భాగంగా బీఆర్ఎస్ అనేక జీవోలు విడుదల చేసిన విషయం తెలిసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎలుగల వెంకటేశం, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, సోన్నాయిల రఘు ,మల్లేశం ,వినోద్ నాయక్, రమేష్, శ్రీనివాస్, కనకరాజు, తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రైతులకు అవగాహన కల్పించిన షీ టీం సభ్యులు




**మిర్యాలగూడ,జూన్ 16, ( ప్రజాజ్యోతి ):-** సైబర్ నేరాలకు గురి కాకుండా, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా ఈ సీజన్లో రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని షి టీం ఎఎస్ఐ తబిత కోరారు . సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదిక వద్ద రైతులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ కొంత మంది సైబర్ నేరగాళ్లు గుర్తుతెలియని నెంబర్లనుండి ఫోన్ లు చేసి రైతు భరోసా, ఋణ మాఫీ జరిగిందా జరగలేదా అని అడిగి బ్యాంకు ఖాతా నెంబర్లు అడిగితే ఇవ్వవద్దని ఆమె తెలిపారు. బ్యాంకు ఖాతా నంబర్లూ ఇవ్వడం వల్ల నష్ట పోయే అవకాశం ఉందని, ఖాతాలో డబ్బు జమ కాకుంటే నేరుగా వ్యవసాయ శాఖ అధికారినీ నేరుగా కలిసి మాట్లాడాలన్నారు. రైతులను మోసగించే వారున్నారని జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో హెూం గార్డు రవీందర్, రైతులు ఉన్నారు.

## దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి ఎన్నో సంస్కరణలు




**తుర్కపల్లి మండలం, జూన్ 16 (ప్రజా జ్యోతి)** దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి బిజెపి ప్రభుత్వం ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసిందని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమాన్ని మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిలుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు? ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల పాలన కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండాలని, జెన్దన్ యోజన పథకం ద్వారా జీరో అకౌంట్ ఇప్పియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, కందుకూరి చలమయ్య, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, బీనారం కనకయ్య, ఆకుల భాస్కర్, ఆకుల శీను, మోత్కుపల్లి బిక్షపతి ,మేకల పాండు యాదవ్, రాము నాయక్, రేణిగుంట భాస్కర్, కందుకూరి వేణు, దుదుక బాబు పాల్గొన్నారు

# పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి

**యూనిఫామ్స్, పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**– ఎస్ఎఫ్ఐ డిమాండ్**



**మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ):** అనుమతుల్లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన పాఠశాల సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి బాలు నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో, మండల పరిధిలో పుట్టగొడుగుల్లాగ పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా టెక్నో,ఐఐటి లాంటి ఆకర్షణీయమైన పదాల పేర్లతో వేలాదిరూపాయ లతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అమ్ముకుంటు న్నా విద్యాశాఖ అధికారు లు పట్టించుకోవడం లేద న్నారు.అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్న విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం సిగ్గుచేటు అన్నారు. అనుమతి లేని పాఠశాలలను సీజ్ చేయటంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, వేములపల్లి మండల కార్యదర్శి సంపత్,రాగ్య, కిరణ్,వెంకటేష్,రఘు, మనీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 102 దరఖాస్తులు

**ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట కలెక్టరేట్, జూన్ 16(ప్రజాజ్యోతి) :**ప్రజాభవన్, హైదరాబాద్ అలాగే సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని, తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 102 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు,అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రత్యక్ష ప్రసారం



**నాంపల్లి, జూన్,16(ప్రజా జ్యోతి):**రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 1031 రైతు వేదికల్లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాంపల్లి మండలంలో మూడు గ్రామాల రైతు వేదికల్లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేపట్టిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు మరియు మహిళా రైతులతో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, తహశీల్దార్ గూగులోత్ దేవ సింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వి.ఆర్.కే శర్మ, ఏంపీఓ ఝాన్సీ సుంకిశాల రైతు వేదిక నుండి మండల వ్యవసాయ అధికారి బండారు శివ,టి.పి.గౌరారం రైతు వేదిక నుండి పాల్గొన్నారు. అదేవిదంగా వ్యవసాయ విస్తారణ అధికారులు అనుష , గణేష్, సాయికుమార్, జగన్,పావని, వివిధ రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్లు అధిక సంఖ్యలో రైతులతో వీక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బ్లడ్ డోనర్ కొత్తపల్లి సైదులుకు రక్తదాత సుఖీభవ అవార్డు అందజేత



**మిర్యాలగూడ,జూన్ 16,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణానికి చెందిన బ్లడ్ డోనర్ కొత్తపల్లి సైదులుకు రక్తదాత సుఖీభవ అవార్డు దక్కింది.అనుముల మండలం హాలియాలో సుమంగల్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం తల సేమియా బాధిత పిల్లల కోసం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కొత్తపల్లి సైదులకు రక్తదాత సుఖీభవ అవార్డును ప్రదానం చేసి సన్మానించడంజరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రక్తదానం చేస్తూ,తన మిత్రులతో,తెలిసిన రక్తదాత సోదరులతో రక్తదానంచేయించినందుకు గాను గుర్తింపుగా రక్తదాత సుఖీభవ అవార్డును ప్రధానం చేయడంజరిగిందన్నారు. ఈ అవార్డు రావడంతో నాపై మరింత బాధ్యతను పెంచిందని,నాతోపాటు చుట్టుప్రక్కల ఉన్న ప్రతీ ఒక్కరికి రక్తదానం పట్ల అవగాహనకల్పిస్తానని,అత్యవసర సమయంలో రక్తం తక్కువయ్యి చనిపోకుండాకాపాడతానని, ప్రతి ఇంటికి ఒక రక్త దాత తయారు కావాలని కోరారు.ఈ అవార్డులను అందజేసిన అమిర్ ఆలీ ఫౌండేషన్ చైర్మన్ అమిర్ ఆలీ కి ప్రత్యేక ధన్యవాదములుతెలిపారు.ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరాన్ని సీనియర్ కాంగ్రెస్ నేత,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రారంభించారు,వారి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయడంజరిగింది.ప్రముఖ సామాజిక వేత్త శంషాబాద్ సిద్దు రెడ్డి చేతుల మీదుగా నటుడు ఇంద్రసేన (ఫిల్మ్ హీరో), మునిర్ తదితర ప్రముఖులు పాల్గొనగా వారి చేతులమీదుగా రక్తదాతలను సన్మానించడం జరిగింది.

## రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ప్రారంభం

**–మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం**



**నిడమానూరు, జూన్ 16(ప్రజాజ్యోతి):**నిడమనూరు మండలం ఊట్కూరు రైతువేదికలో సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ని మండల అగ్రికల్చర్ అధికారితో కలిసి నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమాన్ని మన మండలంలోని రైతులందరూ వీక్షించే విధంగా రైతు వేదిక ఊట్కూరు యందు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ రెడ్డి,ముంగి శివమారయ్య, విజయ్ కుమార్ గౌడ్, మండలం హార్టికల్చర్ ఆఫీసర్ రిషిత, పంచాయతీ సెక్రటరీ మాధవి ప్రియా, ఏఈవో మహేష్, చర్కాశ్రీను ,తదితరులు ,పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక ద్వారా వ్యవసాయం సాగు చేయాలి

-నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

**నిడమనూరు, జూన్ 16(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.అదేవిధంగా రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అందించే సూచనలు,సలహాలు పాటించాలని పలువురు కోరారు.అదేవిధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది.రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈసందర్భంగా నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం మాట్లాడుతూ ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్యం,నూతన సాంకేతిక ద్వారా వ్యవసాయ సాగు తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికీ అప్పుడు అందించే సూచనలు సలహాలు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేయుచున్నారు .రైతు సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలపై రైతులు తెలియజేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు రైతు నేస్తం కార్యక్రమానికి



నిడమనూరు మండలంలోని రైతులందరూ వీక్షించే విధంగా మన రైతు వేదిక నిడమనూరు యందు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు . ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మండల తహసీల్దార్ కృష్ణయ్య , నిడమనూరు ఏఈవోలు విజయచంద్ర, ముప్పారం ఏఈవో క్రాంతి కుమార్, పెద్దలు మాజీ ఏజిపి ఉన్నం సత్యనారాయణ , చెరక శ్రీను, పోలేరవి సింగిల్ విండో డైరెక్టర్, రైతులు నరసింహ రెడ్డి, నాగార్జున రెడ్డి, ఎడబాల వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటేశ్వర్లు, లాజర్, ఇతర రైతులు , గ్రామస్థాయి, మండలస్థాయి ప్రజాప్రతినిధులు , తదితరులు, పాల్గొన్నారు.

## మంచి చదువు, భోజనమే కాదు... ఆరోగ్యానికి రక్ష అంగన్వాడీ కేంద్రాలు...!

ప్రతి కేంద్రంలో ఉచితంగా మందులు పంపిణీ

– సిడిపిఓ రేఖల మమత

**మిర్యాలగూడ,జూన్ 16, ( ప్రజాజ్యోతి ):** ప్లే స్కూల్ గా అవతరించిన అంగన్వాడి కేంద్రాల్లో మంచి చదువు,భోజనంతో పాటు ఇకపై మందులు కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి రేఖల మమత తెలిపారు. సోమవారం స్థానికంగా విలేకరులతోమాట్లాడుతూ మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడికేంద్రాలకు మెడికల్ కిట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కేటాయించిందన్నారు. మెడికల్ కిట్లో 16 రకాల వ్యాధులకుమందులున్నాయని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పిల్లలకే కాకుండా, అంగన్వాడి పరిధిలోని పెద్దల కోసం కిట్ లోని మందులు వాడవచ్చని తెలిపారు. ఏ ఏ వ్యాధికి ఏ మందులు వాడాలో కిట్ లో ఒక బుక్ లెట్ ఉందని ఆమె తెలిపారు. చెవి పోటు, కంటి సంబంధించిన నొప్పుల నివారణకు డ్రాప్స్, నులిపురుగుల నివారణకు సిరప్స్, జ్వరానికి టాబ్లెట్స్, చర్మ



సంబంధ, జలుబు తదితర వ్యాధులకుమందులున్నాయని ఆమె తెలిపారు. మందులు అంగన్వాడి పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులు, సామాన్య ప్రజలకు మందులు ఇస్తామని ఆమె తెలిపారు. ఇందుకుగాను సెక్టార్ సమావేశాల్లో అంగన్వాడి టీచర్లకు మందులు ఎలా ఇవ్వాలో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ప్రతి కిట్లో ఒక బుక్లెట్ లో వివరాలు న్నాయి ఆమె తెలిపారు. త్వరలో మండలం, పట్టణ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు అందజేస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత ఉన్నారు.

# పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు

కె.భవ్య, జూనియర్ సివిల్ జడ్జి

**కోదాడ టౌన్, జూన్ 16( ప్రజా జ్యోతి):** బడి ఈడూ పిల్లలు పనిలో ఉండకూడదని బడిలో ఉండాలనిలి జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. సోమవారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలకార్మిక నిర్మూలనఅనే అంశంపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాతూ పిల్లల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చాయని అందులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం ఒకటన్నారు.పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని,పిల్లలను పనిలో పెట్టుకున్నవారికి లేబర్ అధికారులు జరిమానాలు విధిస్తారన్నారు. పిల్లలు ఏదైనా ప్రమాదంలో వుండే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలన్నారు.పిల్లలు సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలి,వాటికి బానిసలు కావద్దాన్నారు. తరగతి గదిలో పాఠాలు వింటూ,మీ సీనియర్స్ ను, మంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను చూసి, ఉపాధ్యాయులు చెప్పే విషయాల ద్వారా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. పోక్సో చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నియంత్రణ చట్టం, విద్యా హక్కు చట్టం, బాలల హక్కుల రక్షణ చట్టాలు అనేకం




ఉన్నాయని,మీరు చట్టపరిధిలో చట్టాలకు లోబడి నడుచుకుంటే భవిష్యత్ బాగుంటుందన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ లీగల్ అవేర్ నెస్ ప్రోగ్రాం లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ . సత్యనారాయణ, అడిషనల్ పి.పి.సిలివేరువెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం, హైస్కూలు ఇంచార్జీ హెడ్ మాస్టర్ డి. మార్కండేయులు, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, హేమలత, మంద వెంకటేశ్వర్లు, సెగ్గెం. వెంకటాచలం, దొడ్డ శ్రీధర్, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు బదుగులసైదులు, ఖాజామియా, ఎం.బ్రహ్మం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలి



**నాంపల్లి, జూన్,16 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి చంద్రమౌళి డిమాండ్ చేశారు.సోమవారం నాంపల్లిలో సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాంపల్లి పాత తాలూకాలో మర్రిగూడెం, గుర్రంపోడు, చింతపల్లి మండలాలతో ఉన్నటువంటి నాంపల్లికి మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలి. దూర ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గరగా ఉన్నటువంటి కోర్ట్ అయితే వారికి సత్వర పరిష్కారం దొరుకుతుందన్నారు.ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న భూమి తగాదాలు ఇతర పంచాయతీ కేసులు పరిష్కారమైతే భూమి సాగిలోకి వస్తుంది. రైతులకు న్యాయం జరిగే విధంగా ఉంటుందన్నారు. మున్సిఫ్ కోర్టు ఏర్పాటు కోసం మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి దీనిపై స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే విధంగా చూడాలని, గతంలో ఉన్న తాజా మాజీ జెడ్పిటిసి ఎంపీపీ ప్రజా ప్రతినిధులు అందరూ స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, గడ్డం ఎల్లేష్, యాదయ్య వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం




**చిట్యాల జూన్ 17(ప్రజా జ్యోతి)**బీ చిట్యాల మండలంలో ఏపూరు, వఠిపాకల,నేరడ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నకరికంటి సునీత పాల్గొని పిల్లలతో అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అనంతరం మాట్లాడుతూప్రీస్కూలులో విద్యతోపాటు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం ముగించడం జరుగుతుంది. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది.అనంతరం మర్రి అశోక్ విద్యార్థులకు పలకలు బహుమతిగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య,నేరడ గ్రామపంచాయతీ సెక్రటరీ మేకల వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడీ టీచర్లు,ఎన్ హంసమ్మ,డి ధనలక్ష్మి,మేడి జానకమ్మ,ఎస్ అలివేలుమంగ,వి సుజాత,కే జ్యోతి,కే నాగరాణి,ఆశా వర్కర్లు బి వసంత,వి సైదమ్మ,వి నాగమణి,బి నీరజ,బి లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ప్రాచీన హస్తకళలు అద్భుతం

: ట్రైని ఐఏఎస్ లు

**చౌటుప్పల్, జూన్ 16 ( ప్రజా జ్యోతి )** భారతీయ ప్రాచీన హస్తకళలు అద్భుత మనీ ట్రైనీ ఐఏఎస్ అధికారులు అన్నారు.దసోమవారం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మినీ క్రాఫ్స్ హస్తకళల కేంద్రాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన సౌరబ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కర్లాన్ చిగ్తి యాన్వి, కొయ్యడా ప్రణయ్ కుమార్ లు సందర్శించారు. భారతీయ ప్రాచీన హస్తకళలైనా బ్లాక్ ప్రింటింగ్ స్క్రీన్ ప్రింటింగ్ బాతిక్ ప్రింటింగ్, టై అండ్ డై పద్ధతిలో నూలు వస్త్రాలను తయారు చేసే పద్ధతిని పరిశీలించారు. తెలంగాణ క్యాడర్కు కేటాయించిన 2024 ట్రైనీ ఐఏఎస్ ల బృందం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణలో తెలంగాణ దర్శన్ లో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో ఇక్కడికి వచ్చారు. పర్యావరణానికి హాని కలగకుండా నూలుతో తయారైన వస్త్రాలపై, ప్రకృతి నుంచి సేకరించిన రంగులతో తయారైన వస్త్రాలు ధరించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి సైతం మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రాచీన భారతీయ హస్తకళలకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో టెక్స్టైల్ పార్కులో మిమి క్రాఫ్ట్స్ పేరుతో హస్తకళల



కేంద్రాన్ని ప్రారంభించామని మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నామని ఈ కేంద్రం వ్యవస్థాపకుడు ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి వారికి వివరించారు. కేంద్ర నిర్వాహకురాలు పుష్పలత, మర్రి చెన్నారెడ్డి మానవ వరులు అభివృద్ధి సంస్థ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పెద్ద బోయిన, చేనేత జోలి శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రామ్ రెడ్డి,దండు మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**గరిడేపల్లి,జూన్ 16(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో కొలువుదీరిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు వంగిపురం వినయ్ ఆచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మంగళ స్నానాలు,అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్చార ణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు.సుప్రభాతం, తోరణ అలంకరణ,ప్రబోధిత, ఆరగింపు,మూల విరాట్ లకు అభిషేకం,అలంకరణ,సహస్ర కుంకుమార్చన,ఎదుర్కోలు, స్వామి కళ్యాణం చేశారు. అన్నదాన దాత రెడబోతు జగన్మోహన్ రెడ్డి స్వప్న దంపతులు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యడవల్లి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ పయిడి మర్రి రంగనాథ్,ఎస్సై చలికంటి నరేష్,మాజీ సర్పంచ్ మూలగుండ్ల సీతారాంరెడ్డీ, ఆలయ మాజీ చైర్మన్ గుండ్ల సత్యనారాయణ రెడ్డి, మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, ఆరే కృష్ణారెడ్డి,మీసాల యోహాన్,చాందిమియా పెండెం ముత్యాలు, కృష్ణ రామాంజి గౌడ్,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై

పోలీస్ కళాజాత ప్రదర్శన



మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ): రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై సోమవారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలోని కె ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పోలీసులు కళాజాత ప్రదర్శించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డి టి ఆర్ బి సిబ్బంది, జాగృతి పోలీస్ కళాబృందం సభ్యులు తమ ఆట,పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు అందజేయరాదని, తనిఖీలలో పట్టుబడిన, ప్రమాదాలు కు గురైన తల్లిదండ్రులపై పోలీసులు కేసులు నమోదు చేస్తారని ఈ విషయంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని కోరారు. మాదకద్రవ్యాలు ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వినియోగం బారిన పడకుండా పిల్లలను తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. డ్రగ్స్ విక్రయాలు, రవాణాపై ఏమాత్రం సమాచారం ఉన్న పోలీసులకు అందజేయాలని కోరారు. ప్రమాద రహిత, డ్రగ్స్ రహిత జిల్లాగా నల్లగొండలో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సైలు ఎం లక్ష్మయ్య, ఏ సైదులు, వి పి ఓ మహేష్, రూరల్ కానిస్టేబుల్ సైదులు,మహేష్, హోంగార్డులు ప్రేమ్ సాగర్, జానీ, కళాజాత సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ..

**రాయితీకి ఆదేశాలిచ్చిన డిఈఓ కు కృతజ్ఞతలు**

**..టియూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు రాంరెడ్డి**



చౌటుప్పల్, జూన్ 16 ( ప్రజా జ్యోతి ) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50 ఫీజు లో రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా యూనియన్ పక్షాన డీఈఓ ను కోరిన వెంటనే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఉత్తర్వులను అమలు చేయడం కోసం మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ చౌటుప్పల్ డివిజన్ స్టాప్ రిపోర్టర్ దోనూరు రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను, ఇష్టానుసారంగా చేస్తున్న ఫీజుల వసూలును అరికట్టాలని, ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని దోనూరు రాంరెడ్డి కోరారు.

## సర్వే నెం,106ను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

: మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి




**చౌటుప్పల్, జూన్ 16 ( ప్రజా జ్యోతి )** రాచకొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 106ను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలని అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్‌లో ఆర్డీఓ శేఖర్ రెడ్డి కి అల్లాపురం రైతులతో కలసి అయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. .1954 నుంచి భూమిని సాగు చేసుకుంటున్నామన్నారు. ధరణి వచ్చాక పాసుబుక్కులు ఇవ్వకుండా 106 ను సర్వే నెంబర్ ను నిషేధిత జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. నిషేధిత జాబితా నుండి సర్వే నెంబర్లు తొలగించి పాసుబుక్కులు ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో అర్ధ చిన్న వెంకట్ రెడ్డి, సింగి రెడ్డి మహిపాల్ రెడ్డి వరకాంతం మహిపాల్ రెడ్డి, సర్కంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అర్ధ జనార్ధన్ రెడ్డి, బొడ్డు జంగయ్య, వరకాంతం మహిపాల్ రెడ్డి, బోయిని యదయ్య, బూతం ముత్యాలు. ముత్యాల మోహన్ రెడ్డి, ముత్యాల యాది రెడ్డి, బొడ్డు జంగయ్య, బూతం లింగస్వామి, బూతం యదయ్య, బూతం రాములు, బోయిని శ్రీశైలం, ముత్యాల కృష్ణ రెడ్డి, ముత్యాల ప్రతాప్ రెడ్డి, జంగా రెడ్డి, ముత్యాల కృష్ణ రెడ్డి, ముత్యాల లక్కు నాయక్, ముత్యాల సుగుణమ్మ, బూతం పద్మమ్మ, సింగి రెడ్డి జంగా రెడ్డి, బొల్లా రాములమ్మ, బొల్లా గాలయ్య, బూతం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోతె లో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**మోతె జూన్ 16(ప్రజాజ్యోతి):** కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం మోతె మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ చిన్న వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి ఆశ శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి పుష్పగుచ్ఛాలు సమర్పించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.... పద్మావతి రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని, ఆమె నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టిందని కొనియాడారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూడా చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బొక్క ఉపేందర్




రెడ్డి, అయితే బోయిన వెంకన్న,బొడ్డు సాలయ్య, గురిజాల వెంకన్న, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, యువత, పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# బ్యాంకు ఉద్యోగి.. మా భూమిని కబ్జా చేస్తున్నాడు...

**అడిగితే దౌర్జన్యం చేస్తున్నాడంటూ**

**సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన దళితులు**

**మిర్యాలగూడ, రూరల్ 16,( ప్రజాజ్యోతి ):** ఆయనో బ్యాంకు ఉద్యోగి... ఓ భూమిని కొనుగోలు చేశాడు... రాత్రికి రాత్రి పక్క భూమిని కూడా కబ్జా చేసేందుకు యంత్రాలతో దున్నేస్తున్నాడు... ఇదేమని అడిగితే దుర్జనానికి పాల్పడుతున్నాడు... అధికారులను మచ్చిక చేసుకుని తన వైపు తిప్పుకుంటున్నాడు... రెవిన్యూ కార్యాలయంలోని రికార్డులను సైతం మార్చి వేస్తున్నాడు అంటూ దళిత కుటుంబాలు సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు మొరపెట్టుకున్నారు. స్పందించిన సబ్ కలెక్టర్ విచారణకు ఆదేశించారు. అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామానికి చెందిన బాధితులు దైద రమణమ్మ, శ్రీనివాస్ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోను సర్వే నంబర్ 158/153లో తమకు వారసత్వంగా సంక్రమించిన పట్టా భూమితో పాటు బంచరాయి భూమి ని ఏళ్ల తరబడి తమ కుటుంబీకులు సాగు చేస్తూ వస్తున్నారు అన్నారు. కొన్ని ఏళ్ల క్రితం రామకోటి అనే బ్యాంకు ఉద్యోగి తమ పొలం పక్కన ఉన్న భూమిని కొనుగోలు చేసి తమ స్వాధీనంలో ఉన్న భూమిని కూడా కబ్జా చేసేందుకుప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాత్రి వేళల్లో యంత్రాల సాయంతో పొలం సరిహద్దులుచెరిపేస్తూ,కబ్జా చేస్తున్నాడంటూ పర్యాయాలు ఇదేవిధంగా కబ్జాకుప్రయత్నించగా తాము అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. గతంలో అధికారులు భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచనామా నిర్వహించి ఈ భూమి తమది అంటూ తెలిపినప్పటికీ రామకోటి మళ్లీ మళ్లీ అదే కబ్జా వ్యవహారాన్ని కొనసాగిస్తూన్నాడాన్నారు. తిరిగి రెండు రోజుల క్రితం రాత్రి వేళల్లో జెసిబి లతో తమ ఆధీనంలోని పొలంలో చదును చేస్తుండగా




అడ్డుకోబో యిన తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారన్నారు. మహిళలు అని చూడకుండా దౌర్జన్యంగా దాడులకుపాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, ఇది సివిల్ మ్యాటర్ అంటూ పట్టించుకోవట్లేదు అని, స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఇప్పటికే రికార్డులలో తప్పుడు వివరాలు నమోదు చేసినట్లు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనాఉన్నతాధికారులు స్పందించి సదరు బ్యాంకు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని, తమ భూమి కబ్జా కి గురి కాకుండా చూడాలని వేడుకున్నారు. వారివెంట దైద బుచ్చమ్మ,దైద మల్లేశ్వరి, దైద నాగేశ్వరరావు,దైద కశీయ్య, దైద రేణుక, వెంకటయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విధానం రైతులకు లాభసాటి

**రైతు నేస్తం కార్యక్రమం**

**మునుగోడు: జూన్, 16, (ప్రజా జ్యోతి) న్యూస్..** ముఖ్య అతిథిగా గౌరవ శ్రీ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మునుగోడు మండల కేంద్రంలో ని కొంపెల్లి గ్రామంలో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతులు దళారీలను నమ్మకుండా అగ్రికల్చర్ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని శాస్త్రీయ విధంగా వ్యవసాయం చేయాలని రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రస్తుతం రైతులు నడుస్తున్నందున రైతులకు వెంటనే రైతుబంధు అకౌంట్లో వెయ్యాలని వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చి రైతు పండించే పంట మంచి దిగుబడి ఇచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో రైతులకు అందించాలని



రైతు కష్టం ప్రభుత్వం గుర్తించాలని రైతు దేశానికి వెన్నుముక లాంటి వాడని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి పద్మజ మరియు వ్యవసాయఅధికారులు మహిళా రైతులు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల న్ 17(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామపంచాయతీ అటెండర్ మంకాల మల్లయ్య ఇటీవల కాలంలో మరణించగా ఆయన సంతాప సభలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరం వేముల వీరేశం ఆదేశానుసారం ఆ కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి, దేశబోయిన మల్లేష్, మేడబోయిన సత్తయ్య, మంకాల లింగయ్య, చింతకింది వెంకటేష్, దేశబోయిన సత్తయ్య, మేడి రాజు, వట్టిపెల్లి మల్లేష్, గోలి నరేష్, దేశబోయిన మురళి, తాటికొండ బుచ్చమయ్య, నందిపాటి యాదయ్య, వెన్నపూసల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ గైనకాలజిస్ట్ గా అవార్డు అందుకున్న డాక్టర్ రమాదేవి




**మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు రమాదేవి ఉత్తమ గైనకాలజిస్ట్ గా అవార్డు అందుకుంది. ఆదివారం హైదరాబాద్ నోవాటెల్ హొటల్లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ హాల్లో సుమన్ టీవి నిర్వహించిన డాక్టర్ అవార్డ్స్ కార్యక్రమంలో మిర్యాలగూడ కు చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవికి డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్ చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీమంత్రి హరీశ్ రావ్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ,హైడ్రా కమీషనర్ ఎ వి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఉత్తమ డాక్టర్ గా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, ఈ అవార్డ్ తనపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం.



**నాగారం జూన్ 16 ప్రజా జ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ మొదటి సంవత్సరం బై పి సి లో మల్లేపాక శృతి 436/440 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించగా ఎం పి సి లో షేక్ ఆస్లా తభసుమ్ 445/470 మార్కులు సీ ఈ సి లో గుగులోతు మహేష్ 353/500 మార్కులు సాధించారు అని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు.

# రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానించిన సి ఎం

**పాలక వీడు, జూన్ 16(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రైతు వేదికలలో సోమవారం రోజున బొత్తలపాలెం, జాన్ పహాడ్, గుడిగుంట్ల పాలెం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంను ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం, ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లని ఉద్దేశిస్తూ ప్రతి రైతు, రైతు నేస్తం కార్యక్రమానికి హాజరయ్యి శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు పొంది లాభదాయకమైన వ్యవసాయాన్ని సాగు చేయవలసిందిగా చెప్పడం జరిగింది. ఈ



కార్యక్రమానికి మూడు రైతు వేదికల ద్వారా మండల ప్రత్యేక అధికారి శంకర్, తాసిల్దార్ కమలాకర్ , ఎంపీడీవో లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి , కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ సుబ్బారావు , నరసింహ రావు , వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్ వెంకటేష్, గోపి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల

నల్లగొండ పట్టణంలో గిఫ్ట్ ట్రీ ప్రారంభం

పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య

**నల్లగొండ జూన్ 16 (ప్రజా జ్యోతి)**ఃనిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డిలు అన్నారు. నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్ లో పృథ్వీరాజ్ నూతనంగా ఏర్పాటు చేసిన గిఫ్ట్ ట్రీని సోమవారం నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపైనే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకుంటే తాను ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి నల్గొండ పట్టణంలో సెట్విన్ తో పాటు పలు కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్




గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, కనగల్ మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు గడిగ హిమబిందు శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్ బాబు, మారగోని గణేష్, వజ్జ రమేష్, కత్తుల కోటి, మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా అశోక్ సుందర్, ఎగ్గడి సుజాత, సూరెడ్డి సరస్వతి, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, 48 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాదం అనిల్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సిద్దు, కంచర్ల ఆనంద్ రెడ్డి, శ్యామ్, రాజశేఖర్ , చింతపల్లి గోపాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలలో డయేరియా సమస్యలు అరికట్టాలి

ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ

డాక్టర్ పద్మ డి ఐ ఓ



**నల్లగొండ జూన్ 16( ప్రజా జ్యోతి)** పానుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయేరియా నిలుపుదల ప్రచార కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పద్మ జిల్లా ఇమేజెస్ అధికారి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగినది. ఇందులో డాక్టర్ పద్మ డి ఐ ఓ మాట్లాడుతూ.. మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ చేయడం జరుగినది. ఈనెల 16వ తారీకు నుంచి 30వ తారీకు వరకు వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. జిల్లా అంతట ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు.ఒక ప్యాకెట్ను లీటర్ మంచి నీటిలో కలుపుకొని నీళ్ళ విరేచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. ఇది ఒక్కరోజు మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్ప , కృష్ణ ఎస్. ఒ.,డిపిఓ విష్ణు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ వేలం పాటలు

**వలిగొండ జూన్16(ప్రజాజ్యోతి న్యూస్)** మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు నిర్వహించనున్న వివిధ సామాగ్రి అమ్ముకొనుటకు వ్యాపార లావాదేవీలకు టెండర్ కం వేలం పాటలు అనివార్య కారణాల వల్ల ఈ నెల 18 న నిర్వచనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షించిన రైతులు

**చిట్యాల జూన్ 16(ప్రజా జ్యోతి):** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో వీడియో కాన్సరెన్స్ ద్వారా రైతు నేస్తంను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలంలోని అధికారులు రైతులు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొనేటి యాదగిరి, పాల ఉత్పత్తిదారుల సంఘం అద్యక్షుడు గుత్తా యాదగిరి రెడ్డి, అద్దెల లింగారెడ్డి,పల్లపు బుద్ధుడు, గొలనుగొండ దశరథ పాల్గొన్నారు.

## రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షించిన రైతులు



**చిట్యాల జూన్ 16(ప్రజా జ్యోతి):** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో వీడియో కాన్సరెన్స్ ద్వారా రైతు నేస్తంను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలంలోని అధికారులు రైతులు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొనేటి యాదగిరి, పాల ఉత్పత్తిదారుల సంఘం అద్యక్షుడు గుత్తా యాదగిరి రెడ్డి, అద్దెల లింగారెడ్డి,పల్లపు బుద్ధుడు, గొలనుగొండ దశరథ పాల్గొన్నారు.

## గంట్ల లీలాదేవికి నివాళులర్పించిన వేముల వీరేశం



**చిట్యాల జూన్ 17(ప్రజా జ్యోతి)ః** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో గంట్ల లక్ష్మా రెడ్డి సతీమణి లీలాదేవి సోమవారం మరణించిన ఆమె పార్థివ దేహానికి పూల వేసి నివాళు లర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఆయన వెంట మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య,నీలకంఠ లింగస్వామి, చెరుకుపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి లో గంజాయి కలకలం

**పోలీసులకు పట్టుబడిన నలుగురు నిందితులు**

**పరారీలో మరొక నిందితుడు**

**అనంతగిరి, జూన్, 16( ప్రజా జ్యోతి)** అనంతగిరి పోలీసులు చేసిన ఆకస్మిక తనిఖీలు చేయగా గంజాయి ని కొనుగోలు చేసి సేవిస్తున్న మిగిలిన భాగాన్ని విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్టు అయ్యారు సోమవారం కోదాడ రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు వివరాలు ప్రకారం అనంతగిరి గ్రామ శివారులో చాకలి గట్టు వద్ద నలుగురు యువకులు గంజాయి తీసుకుంటున్నారని సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని తనిఖీలు చేశారు దర్యాప్తులో కి చెందిన షేక్ సైదా బాబు,నడిగూడెం మండలానికి చెందిన బడేటి వెంకటేష్, చెవుల శ్రీకాంత్ వద్ద తల 300 గ్రాముల చొప్పున మొత్తం1.9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు వారి వద్ద మూడు సెల్ ఫోన్లు కూడా పట్టుబడ్డాయి నిందితులు గత కొంతకాలంగా పరస్పర పరిచయంతో కలిసి గంజాయి కొనుగోలు చేసి సేవిస్తూ మిగతా గంజాయి ని ఇతరులకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది ఈ వ్యవహారానికి మిర్యాలగూడెం కి చెందిన గంజాయి కేసులో ఇప్పటికే నిందితుడైన భాను ప్రకాష్ ప్రధానంగా సంబంధం కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు ఈ నెల 8న భాను ప్రకాష్ మల్కాజిగిరి నుంచి తిరిగి వస్తూ గంజాయిని అందజేసేందుకు కనగల సతీష్ కు సమాచారం ఇచ్చాడు 11వ తేదీ అనంతగిరి చాకలి గట్టు వద్ద అతనిని కలుసుకొని పదివేల రూపాయలకి ఒక కేజీ, 3000 చొప్పున మిగిలిన 300 గ్రాములు గంజాయిని కొనుగోలు చేశారు కొంత భాగాన్ని అక్కడే రాళ్ల మధ్యలో దాచి మిగిలిన గంజాయితో భాను ప్రకాష్ మోటార్ సైకిల్ పై అక్కడ నుంచి వెళ్లిపోయాడు అదే రోజు మధ్యాహ్నం దాచి పెట్టిన గంజాయి ని తిరిగి తీసుకునేందుకు వచ్చిన నలుగురి ని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు కేసులో ప్రధాన నిందితుడు భాను ప్రకాష్ పరారీలో ఉన్నాడు పట్టుబడిన గంజాయి విలువ 47,500 రూపాయలు గా అధికారులు అంచనా వేశారు ఈ ఆపరేషన్ లో కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి నేతృత్వంలో ఎస్సై నవీన్ కుమార్, కానిస్టేబుల్ నిరంజన్,సతీష్, శ్రీను, నరసింహ పాల్గొన్నారు



# వ్యవసాయాన్ని పండగ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

వారి ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేస్తామన్నారు. ఇప్పటికే ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసినట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయ పనిముట్లను, సోలార్ ద్వారా పంపు చెట్లను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 16 వేల కోట రూపాయలనే రుణమాఫీ చేసిందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులను చేసి రాష్ట్రంపై నేను భారం మోపిందన్నారు. ఆ ప్రభుత్వం చేసినప్పుడు తీర్చడానికి తాము నిరంతరం శ్రమిస్తున్నట్లు వివరించారు. తాము సన్న వడ్లు పండించిన రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ ను చెల్లించామని తెలిపారు. రెండు కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన బిక్కని రాజమ్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు రాజమ్మ మాట్లాడుతూ తనకు నాలుగు ఎకరాల పొలం ఉందని అందులో 8పుట్ల వరకు సన్న వడ్లను పండించినట్లు తెలిపారు. తనకు 1,80,000 రుణమాఫీ జరిగిందని సన్న వడ్లకు 15 వేల బోనస్ వచ్చిందని రైతు భరోసా కింద 17100 అందిందని తమ కుటుంబం మీ పాలనలో సంతోషంగా ఉందని వివరి ంచారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరి పిల్లలను బాగా చదివించాలని సూచించారు. అనంతరం రైతు వేదిక దగ్గరలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శాసనసభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. వాటిని మరమ్మత్తు చేయించి లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డిఓ రమణారెడ్డి వ్యవసాయ అధికారి శ్రవణ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు బ్యాగులు అందజేత



**చిట్యాల జూన్ 17(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణం శివనేని గూడెంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థి యూని అడ్వైజర్ సీఈవో కన్నెబోయిన బాలు యాదవ్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వచ్ఛమైన విద్యా అందించాలని కోరారు గ్రామంలోని ప్రముఖులు పాఠశాల పేద విద్యార్థులు నాదుకోవడానికి ముందుకు రావాలని సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాగులు అందించిన దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ, ఉపాధ్యాయులు నర్ర నరేందర్ రెడ్డి, గంగుల కృష్ణకొప్పుల ఉపేందర్, కన్నబోయిన చంద్రయ్య,లక్ష్మమ్మ, రుద్రవరం సహదేవులు,శ్రీశైలం కృష్ణయ్య,బొబ్బిలి రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షించిన రైతులు



**మఠంపల్లి జూన్ 16 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలంలోని మఠంపల్లి,పెదవీడు,వర్దాపురం గ్రామలలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం రైతు నేస్తంను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలంలోని అధికారులు రైతులు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లావూరి మంగ,ఎంపిడిఓ జగదీష్ కుమార్,మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓ లు శ్రావ్య, సునీత,రైతులు పాల్గొన్నారు.

## బెస్ట్ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 16(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లో ఆదివారం జరిగిన సుమన్ టీవీ డాక్టర్ అవార్డ్స్ కార్యక్రమంలో బెస్ట్ డాక్టర్ అవార్డును జిల్లా కేంద్రంలోని మన అమ్మ హాస్పిటల్ ఎండీ, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సుధీర్ కుమార్ అందుకున్నారు.గత 15 సంవత్సరాలుగా సూర్యాపేట పట్టణంలో డాక్టర్ సుధీర్ కుమార్ ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గా ఎంతో క్లిష్టమైన సర్జరీలు చేస్తూ అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు.హైదరాబాద్ హైటెక్స్ నోవేటల్ లో జరిగిన సుమన్ టీవీ డాక్టర్ అవార్డ్స్ కార్యక్రమంలో బెస్ట్ డాక్టర్ అవార్డును ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు డాక్టర్ సుధీర్ కుమార్ కు అభినందనలు తెలిపారు.